కొనసాగుతున్న పాలిసెట్ మొదటి దశ కౌన్సెలింగ్

నిజామాబాద్ అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం టీజీపాలిసెట్-2025 మొదటి దశ కౌన్సెలింగ్ నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్‌లైన్ సెంటర్‌లో కొనసాగుతోంది. స్లాట్ బుక్ చేసుకున్న 430 మంది విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన గురువారం నిర్వహించారు. జిల్లా సమన్వయకర్త పి.భారతి, సిస్టమ్ అడ్మిన్ నితిన్‌పవార్‌లు కౌన్సెలింగ్ ప్రక్రియను పరిశీలించారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిన విద్యార్థులు తప్పనిసరిగా వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలని జూలై 1 వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకుంటే జూలై 4న సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు.


● నగరంలో కురుస్తున్న వర్షం

దంచికొట్టిన వాన

● జిల్లా వ్యాప్తంగా 48.9 మి.మీ వర్షపాతం నమోదు ● అత్యధికంగా సాలూరలో 91.3 మి.మీ వర్షం

నిజామాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నైరుతి రుతుపవనాల ప్రభావంతో జిల్లాలో భారీ వర్షం కురిసింది ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో రైతులు ఊరట చెందారు. ఆరుతడి పంటలతో పాటు వరి నాట్లలో నిమగ్నమయ్యారు. భారీ వర్షంతో పాటు పలుచోట్ల వాగుల్లో కూడా కొంత మేర నీళ్లు రావడంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో రైతులు నాట్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ వర్షాలకు ఎస్సారెస్పీలో కూడా స్వల్పంగా వరద కొనసాగుతోంది. గురువారం జిల్లాలో 20 మిల్లీమీటర్ల నుంచి 90 మిల్లీమీటర్ల వరకు పలు మండలాల పరిధిలో ఈ వర్షం పడింది. జిల్లాలో సగటు వర్షపాతం 48.9గా నమోదైంది. జిల్లాలో అత్యధికంగా సాలూర మండలంలో 91.3 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. బోధన్‌లో 87.9, ఎడపల్లిలో 77, రేంజల్‌లో 74.3, వర్నిలో 71 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. జిల్లాలో ఇప్పటి వరకు 123.7 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా 97.2 మిల్లీమీటర్ల వర్షం పడింది. జిల్లాలోని 14 మండలాల్లో సరాసరి సగటు వర్షపాతానికి మించి వర్షం నమోదైంది. జిల్లాలోని 15 మండలాల్లో సగటు వర్షపాతం నమోదు కాగా 4 మండలాల్లో సగటు కంటే తక్కువగా వర్షం కురిసింది.

లక్షా 74వేల 155 ఎకరాల్లో సాగు విస్తీర్ణం

జిల్లాలో వానాకాలం ఆరంభం నుంచి ఇప్పటి వరకు లక్షా 74వేల 155 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతీరోజు ఈ పంటల సాగు విస్తీర్ణం పెరుగుతోంది. ఆరుతడి పంటలకంటే వరిసాగు ఎక్కువగా అయ్యింది. జిల్లాలో ఈ వానాకాలంలో మొత్తం 5లక్షల 58 వేల 973 ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని అంచనా వేశారు. దీనిలో 4లక్షల 37వేల 135 ఎకరాల్లో వరి పంట సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలో పొందుపర్చారు. ఇప్పటి వరకు జిల్లాలో 89వేల 884 ఎకరాల్లో నాట్లు వేశారు. ప్రతీరోజు వందల మంది రైతులు నాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లాలో వరితో పాటు మొక్కజొన్న సాగు కూడా పెరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఈ వానాకాలంలో 53వేల 78 ఎకరాల్లో మొక్కజొన్న సాగు అవుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు 24వేల 240 ఎకరాల్లో సాగు చేశారు. జిల్లాలో సోయా 37వేల 859 ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు 16 వేల 753 ఎకరాల్లో పంటలు వేశారు. జిల్లాలో ఈ సంవత్సరం 23వేల 520 ఎకరాల్లో పసుపు సాగు అవుతుందని అంచనా వేయగా 17 వేల 920 ఎకరాల్లో ఇప్పటి వరకు పంటలను వేశారు. ఇవేకాకుండా పెసర, కంది, మినుముతో పాటు ఇతర పంటలను

మిగతా 8వ పేజీలో...




లోతట్టు కాలనీలు జలమయం

సుభాష్‌నగర్: నగరంలో గురువారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. డ్రైనేజీ నీరు రోడ్లపై చేరింది. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో వర్షం కురవడంతో ఉద్యోగాలు, స్కూళ్లు, కాలేజీలు ముగించుకొని ఇంటికి వెళ్లే విద్యార్థులు, వాహనదారులకు కొంత ఇబ్బందిగా మారింది.



'స్థానిక' ఎన్నికలకు అధికారుల ఏర్పాట్లు



- జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతున్న యంత్రాంగం
- ఎంపీడీవోల బదిలీలకు రంగం సిద్ధం
- ఎన్నికల సమయంలో జిల్లాకు వచ్చిన ఎంపీడీవోలు బదిలీలకు ఆప్షన్
- గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని సిబ్బందిని సర్దుబాటు చేస్తున్న జిల్లా అధికారులు

నిజామాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోంది. కీలకమైన పంచాయతీలు, మండల పరిషత్‌లలో ఖాళీలను భర్తీ చేయనుంది. ఆయా శాఖల పరిధిలో మండల పరిషత్ అధికారులను బదిలీ చేయడంతో పాటు మున్సిపాలిటీలో కీలకమైన పోస్టులను భర్తీ చేస్తున్నారు. మూడు నెలల్లో ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ముందస్తుగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మండల స్థాయిలో కీలకమైన ఎంపీడీవోల నుంచి బదిలీ ఆప్షన్‌లను తీసుకున్నారు. వీరిని బదిలీ చేయడంతో పాటు కొత్తవారిని నియమించేందుకు సిద్ధమవుతున్నారు.

20 మండలాలకు మాత్రమే రెగ్యులర్ ఎంపీడీవోలు

జిల్లాలో 33 మండలాలు ఉన్నాయి. వీటిలో 2 అర్బన్ మండలాలను మినహాయిస్తే 31 మండలాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. వీటి పరిధిలో 20 మండలాలకు మాత్రమే రెగ్యులర్ ఎంపీడీవోలు ఉన్నారు. మిగతా మండలాల్లో 9 ఇంటికి సూపరింటెండెంట్లు, ఇన్‌చార్జి ఎంపీడీవోలుగా ఉండగా 2 మండలాలకు పంచాయతీ ఆఫీసర్లు ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నారు. గత ఎన్నికల సమయంలో ఇతర జిల్లాల నుంచి జిల్లాకు 14 మంది ఎంపీడీవోలు వచ్చారు. వీరిలో మళ్లీ తిరిగి వెళ్లేందుకు 8 మంది ఎంపీడీవోలు ఆప్షన్లు ఇచ్చారు. మిగతా ఆరుగురు మాత్రం ఇక్కడే కొనసాగేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఇతర జిల్లాల నుంచి కూడా జిల్లాకు వచ్చేందుకు పలువురు ఎంపీడీవోలు ఆప్షన్లను ఇచ్చారు. ప్రభుత్వం ఈ బదిలీలు చేపట్టగానే ఆప్షన్లు ఇచ్చిన ఎంపీడీవోలు ఇతర జిల్లాలకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి జిల్లా ఆప్షన్ ఇచ్చిన వారు రానున్నారు. బదిలీ తర్వాత వచ్చేవారికి ఖాళీ అయిన మండల పరిషత్‌లో నియామకాలు చేస్తారు. ఇంకా తక్కువగా ఉంటే ఇన్‌చార్జిలను ఎంపీడీవోలుగా నియమించి ఎన్నికలను నిర్వహించనున్నారు. ఎంపీటీసీ ఎన్నికలకు ఈ ఎంపీడీవోలే ఎన్నికల అధికారులుగా పనిచేయనున్నారు. మండల స్థాయిలో ఖాళీగా ఉన్న ఇతర పోస్టులను కూడా భర్తీ చేస్తున్నారు. మండల స్థాయిలోనే కాకుండా గ్రామ పంచాయతీల పరిధిలో ఖాళీగా ఉన్న కార్యదర్శుల పోస్టుల్లో కూడా కొత్తవారిని నియమించేందుకు సిద్ధమవుతున్నారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో ఎన్నికల అధికారులుగా ఇతర శాఖల వారిని కేటాయించిన కార్యదర్శులు కీలకంగా పనిచేయనున్నారు. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికలను కూడా నిర్వహించే అవకాశం ఉండటంతో పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేస్తున్నారు. మున్సిపాలిటీల పరిధిలో కూడా దీర్ఘకాలికంగా పనిచేస్తూ సీనియర్‌గా ఉన్నవారికి పదోన్నతులను కల్పించారు. సూపరింటెండెంట్‌లుగా పనిచేస్తున్న వారికి మున్సిపల్ కమిషనర్‌లుగా పదోన్నతులు ఇచ్చి ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. బోధన్ మున్సిపల్ కమిషనర్‌ను బదిలీ చేయడంతో పాటు కొత్త కమిషనర్‌ను నియమించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌కు డిప్యూటీ కమిషనర్‌గా రవిబాబును నియమించారు. కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు సూపరింటెండెంట్లకు మున్సిపల్ కమమిషనర్‌లుగా పదోన్నతులు ఇచ్చి ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో కూడా బదిలీలను పూర్తి చేసి వచ్చే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా ఉన్నతాధికారుల బదిలీలు కూడా జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

పెరుగుతున్న నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి మట్టం

- ఎగువ ప్రాంతాల నుంచి వరద రాకతో చిగురిస్తున్న రైతుల ఆశలు
- ప్రస్తుతం నిజాంసాగర్‌లో 5.203 టీఎంసీల నీటి నిల్వ
- మంజీరాకు వెంటనే 1025 క్యూసెక్కుల నీరు రాక

7

మెడికల్ కళాశాలలో లీకేజీల పర్వం



- బకెట్లను అడ్డుపెడుతున్న సిబ్బంది
- పెచ్చులూడుతున్న భవన పైకప్పు
- వర్షం పడితే తప్పని ఇక్కట్లు

7

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెంచాలి

- ఆసుపత్రి, వైద్య కళాశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలి
- వైద్య సేవల్లో నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్
- కలెక్టర్‌తో కలిసి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల పరిశీలన


వైద్య అధికారులతో సమీక్షిస్తున్న హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నిజామాబాద్ అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి పరిశీలించారు. వైద్య కళాశాలలోని అన్ని విభాగాలను కలియతిరిగారు. ఆసుపత్రిలోని వైద్య సదుపాయాలను కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న ఐసీయూ, ఆర్‌ఐసీయూ, ల్యాబ్, బ్లడ్ బ్యాంక్, టీహబ్‌ను తనిఖీ చేశారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలకు అనుగుణంగా వైద్య కళాశాలతో పాటు ఆసుపత్రిలో సదుపాయాలు ఉండే విధంగా చూడాలని ఆయా విభాగాధిపతులను ఆదేశించారు. రోగులకు అవసరమయ్యే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలను గుర్తించి సమగ్ర నివేదికను అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. ఈ నివేదిక ఆధారంగా కళాశాలతో పాటు ఆసుపత్రిలో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. వైద్య సేవల్లో నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. తాను తరచూ ఆసుపత్రిని తనిఖీ చేస్తానని వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని వసతులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు.


మెడికల్ కళాశాలను పరిశీలిస్తున్న అధికారులు

మిగతా 8వ పేజీలో...

రైతు ఉద్యమాలకు కేంద్రంగా జిల్లా

- పసుపు బోర్డు కోసం దశాబ్దాలపాటు రైతులు పోరాటం చేశారు
- కేంద్రం ఇచ్చిన అద్భుతమైన బహుమతి పసుపుబోర్డు
- 29న జరిగే అమిత్ షా సభను విజయవంతం చేయాలి
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, చిత్రంలో ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఎప్పుడూ రైతు ఉద్యమాలకు కేంద్రంగా ఉంటుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పసుపు బోర్డు ఉద్యమంతో పాటు మద్దతు ధరల కోసం రైతులు పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలకు అనుగుణంగానే పసుపు బోర్డు ఏర్పాటు అయిందన్నారు. ఎంపీ అర్వింద్ కృషి వల్లనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. పసుపు బోర్డు కావాలని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు కూడా కోరాయన్నారు. కానీ ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఇక్కడనే ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా వాసినే పసుపు బోర్డు చైర్మన్‌గా నియమించామన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించి సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పదేపదే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ దర్యాప్తునకు ఇవ్వాలని కోరారని అధికారంలోకి వచ్చి 18నెలలు కావస్తున్నా సీబీఐకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే వెంటనే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ దర్యాప్తు సంస్థకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో బీజేపీ తరఫున ఇప్పటికే హైకోర్టులో కేసు వేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు ముందుకు వెళ్లకపోతే హైకోర్టు ద్వారా మరింత ముందుకు వెళ్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సినీ నటుల నుంచి రాజకీయ ప్రముఖులు, హైకోర్టు అడ్వకేట్‌లను, పత్రికల అధిపతులను కూడా వదలలేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యక్తిగత విషయాల్లోకి తొంగిచూశారన్నారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ డే ఎగ్జిబిషన్ ఫొటోలను తిలకించారు.

జిల్లాకు అద్భుతమైన బహుమతి..

దశాబ్దకాలంగా పసుపుబోర్డు కావాలని అనేక పోరాటాలు జిల్లా ప్రజలు చేశారని కేంద్ర ప్రభుత్వం జిల్లాకు అద్భుతమైన బహుమతి ఇచ్చిందని కిషన్ రెడ్డి అన్నారు. జిల్లాలోనే పసుపు బోర్డు కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేసే వరకే మా నిర్ణయం ఉంటుందని, కార్యకలాపాలన్నీ బోర్డు చేతుల్లో ఉంటుందని తెలిపారు. పసుపు బోర్డు పసుపు రైతులకు మేలు జరిగే విధంగా పనిచేయాలని అన్నారు. ఈనెల 29న జరిగే అమిత్‌షా రైతు సమ్మేళనంలో పెద్దఎత్తున రైతులు పాల్గొనాలన్నారు. పసుపు బోర్డు కార్యాలయ ఏర్పాటు అనంతరం నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో రైతు సమ్మేళనం సభ ఉంటుందని రాజకీయాలకు అతీతంగా పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఏర్పాట్ల పరిశీలన

నగరంలోని ఆర్యనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేయనున్న పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మిగతా 8వ పేజీలో...

29న డీఎస్ విగ్రహ ఆవిష్కరణ

తెలంగాణ రాజకీయాల్లో దివంగత నేత డి.శ్రీనివాస్ ప్రముఖ పాత్ర పోషించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. డి శ్రీనివాస్ చివరి రోజుల్లో బీజేపీకి దగ్గరయ్యారన్నారు. జూన్ 29న డి.శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నగరంలోని బైపాస్‌రోడ్డు చౌరస్తాలో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారని తెలిపారు.


అమిత్‌షా సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి, ఎంపీ తదితరులు


ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి, ఎంపీ

అమిత్‌షా పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

నిజామాబాద్ అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఈనెల 29న జరగనున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పోలీసు కమిషనర్ సాయిచైతన్యతో కలిసి కలెక్టరేట్‌లో గురువారం సమీక్షించారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా హోంమంత్రి జిల్లాకు చేరుకుంటారని అన్నారు. కలెక్టరేట్‌లోని హెలిపాడ్‌ను సిద్ధం చేయాలన్నారు. ఆర్అండ్‌బీ అధికారులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతర అధికారులు పర్యటనకు సంబంధించి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు అధికారులను పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఆదేశించారు. కేంద్ర హోంమంత్రి వచ్చే సమయంలో అన్ని రకాల భద్రత చర్యలను తీసుకోవాలన్నారు. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు ఆయన వెళ్లే దారి వెంట భద్రత ఏర్పాట్లు పటిష్ఠం చేయాలని కోరారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, చిత్రంలో సీపీ, అదనపు కలెక్టర్

డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి

● సీపీ సాయిచైతన్య

నిజామాబాద్ అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ న్యూ అంబేద్కర్ భవన్ వరకు సాగింది. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో సీపీ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలపై నేటి యువతకు అవగాహన కల్పించాలన్నారు. మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ కరోలీనా చాంగ్తిన్, అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రసూల్‌బీ, విద్యాశాఖ అధికారి అశోక్‌కుమార్, డాక్టర్ కేశవులు, డాక్టర్ విశాల్, డాక్టర్ రవితేజ, ఐసిడిఎస్, సీడీపీవో సూపర్‌వైజర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న సీపీ

కేంద్ర మంత్రి సమక్షంలో బీజేపీలో చేరిక



మునిపల్లి అనంత్‌రెడ్డి బీజేపీలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

జక్రాన్‌పల్లి, జూన్26 (ఆంధ్రజ్యోతి): కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో జక్రాన్‌పల్లి మాజీ ఎంపీపీ మునిపల్లి కే. అనంత్‌రెడ్డి బీజేపీలో చేరారు. గురువారం నిజామాబాద్‌లో బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి ఆధ్వర్యంలో పార్టీలో చేరగా కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పార్టీ కండువా కప్పి అనంత్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనంత్‌రెడ్డి మాట్లాడుతూ జక్రాన్‌పల్లి మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు అన్ని విధాలుగాకృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బీజేపీ నాయకులు వంశీగౌడ్, శ్రీనివాస్ గౌడ్, బొజ్జ సంజీవ్‌గౌడ్, క్యాతం రాజారెడ్డి, విక్రం పటేల్, పోగుల భాస్క ర్, కృష్ణ, శ్రీధర్, గంగారెడ్డి, నవీన్, సంతోష్, కొలిప్యాక సాయిరెడ్డి,పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో పసుపు రైతులకు ఆహ్వానం



రైతులను అమిత్‌షా సమావేశానికి రావాలని ఆహ్వానిస్తున్న కోటపాటి

మోర్తాడ్ , జూన్26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో నెల 29న జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించడానికి విచ్చేస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మహాసభకు పసుపు రైతులు తరలి రావాలని మోర్తాడ్ రైతులను పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి నర్సింహానాయుడు, బీజేపీ సీనియర్ నాయకుడు బద్దం లింగారెడ్డి, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు పి. తిరుపతిరెడ్డి రైతుల ను ఆహ్వానించారు. అమిత్‌షా బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల రైతులను కోరారు. గురువారం మండల కేంద్రంలోని తక్కూరి వాడ, బద్దంవాడ, ఎలా ల వాడ, మున్నూర్‌వాడ రైతు సంఘాలను వారు ఆహ్వానించారు. పార్టీలకు అతీ తంగా రైతులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు మహిపాల్, శ్రావణ్, రంజీత్, జైడి చిన్నారెడ్డి, లింగాపురం నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

చందూర్ ప్రభుత్వ పాఠశాల తనిఖీ



అధ్యాపకులకు సూచనలిస్తున్న బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్‌మహతో

మోస్రా,జూన్26(ఆంధ్రజ్యోతి): చందూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం రోజు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సామర్థ్యాలు ఏ విధంగా ఉన్నాయని వారితో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ ఏడాదిలో జరిగే విద్యార్థుల పరీక్ష ప్రతిభలో సెమిటెస్ట్, మిడ్ టెస్ట్, ఫైనల్ టెస్ట్‌లలో అంచెలంచెలుగా విద్యార్థుల ప్రతిభ మెరుగుపడాలని సూచించారు. ప్రారంభ పరీక్ష ప్రశ్న పత్రాన్ని పరిశీలించారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలంగాణ విద్యాశాఖ యాపులో పొందుపరిచాలని సూచించారు. గత సంవత్సరం విద్యార్థుల యొక్క ప్రగతి రికార్డ్‌ను పరిశీలించారు. విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని అధ్యాపక బృందానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్ టౌన్, జూన్26 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో చేపట్టిన పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 3, 17వ వార్డులలో జేసీబీ సహాయంతో పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజు పరిశీలించి సీజన్‌వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, డ్రైనేజీల లో చెత్తాచెదారం పారివేయద్దని మున్సిపల్ ట్రాక్టర్‌కు అందజేయాలని సూచించారు. ఆయన వెంట పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్లు దినేష్, చక్రధర్, సానిటర్ జవాన్లు భాజన్న, శంకర్ పాల్గొన్నారు.

రామన్నపేట్‌లో సాహోమహారాజ్ జయంతి

వేల్పూర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో ఛత్రపతి సాహోమహారాజ్ జయంతి వేడుకలను గురువారం షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి సాహోమహారాజ్ చిత్రపటానికి సంఘం అధ్యక్షుడు జాంబవ చామర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్య క్షుడు వినోద్, సభ్యులు పాల్గొన్నారు.

'టీయూలో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి'

డిచ్‌పల్లి,జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీచేయాలని ఏఐఎస్‌ఎఫ్ తెలంగాణ జాతీయ కౌన్సిల్ సభ్యుడు రఘురాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వర్సిటీలో కార్యకర్తల సమావేశానికి హాజరైన అయన మాట్లాడుతూ.. విద్యారంగాన్ని పూర్తిగా ప్రక్షలన చేయాలని వర్సిటీలకు స్వయంప్రతిపత్తి కాపాడాలని వర్సిటీల అభివృద్ధి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావే శంలో వర్సిటీ కన్వీనర్ అజయ్, చందు, అజయ్, నవీన్, విశాల్ పాల్గొన్నారు.

సుంకెట్ తండా పాఠశాలలో టై, బెల్టుల వితరణ

మోర్తాడ్ , జూన్26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుంకెట్ గ్రామ పంచాయతీ పరిధిలో గల గిరిజన తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రూ.1500 విలువ గల టై, బెల్టులను టీఎస్‌యూపీఎఫ్ మండల అధ్యక్షుడు, ప్రధానోపాధ్యాయులు దండు గంగాధర్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు ఎం.నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో టూకే రన్‌లో పాల్గొన్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి



మోతె పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న వేల్పూర్ ఎస్సై సంజీవ్



బోధన్‌లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ దృశ్యం

మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలి

ఆర్మూర్ టౌన్, జూన్26 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని ప్రతీ ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి మామిడిపల్లి చౌరస్తా వరకు టూకేరన్ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల గురించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, దేశంలో యువత పాత్ర కీలకమైందని డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లల పనితీరుపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తు జాగ్రత్తలు తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, మోటర్ వెకిల్ ఇన్‌స్పెక్టర్ వివేకానందరెడ్డి, ఎక్సైజ్ సీఐ అంజిత్‌రావ్, సీడీపీవో, సూపర్ వైజర్, హెచ్‌ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● జడ్పీహెచ్‌ఎస్ పెర్కిట్ పాఠశాలలో

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధక ర్యాలీని నిర్వహించి పాఠశాలలో విద్యార్థులు సేనో డ్రగ్స్ అనే అక్షరాలతో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంత్ రావు,వెంకటరమణచారి, పోశన్న,లక్ష్మణ్,బాజన్న, తది తరులు పాల్గొన్నారు.

కోటగిరి: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోటగిరి ఎస్ఐ సునీల్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి పాత బస్టాండ్ వరకు విద్యార్థులచేత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్‌లు వాహనాలు నడిపితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల లెక్చరర్లు అనిల్, దత్త్రాత్రి, రాము, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: మత్తు పదార్థాల వినియోగం వల్ల ఎంతో మంది జీవితాలు నాశనం అవుతున్నాయని,ప్రజలుమత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై రజనీకాంత్ అన్నారు.గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా ముప్కాల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నుంచి బైపాస్ రోడ్డు వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ,సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: యువత, విద్యార్థులు చెడుమార్గంలో నడవకుండా మంచి మార్గంలో నడుస్తు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై ఎండి మాలిక్‌రహ్మాన్ అన్నారు.గురువారం జక్రాన్‌పల్లిలో విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాలు, డ్రగ్స్ నియంత్రణ, మాదకద్రవ్యాలు, గంజాయి, సైబర్‌నేరాలు, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు పోలీస్‌లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై, హెచ్‌ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్‌లు పాల్గొన్నారు.

మోస్రా: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల మోస్రా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాభివృద్ధి అధికారి నాగనాథ్, కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు బాలాజీ రావు, వైద్య అధికారి విజయ్ కుమార్, ఉమ్మడి వర్ని మండల ఎస్ఐ మహేష్, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మండల కేంద్రంలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, డ్రగ్స్‌కు నిర్మూనకు కృషి చేయాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయడంలో యువకుల పాత్ర కీలకమని, చెడు వ్యసనాలు అటువాటు చేసుకోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, ఉపాధ్యాయులు గంగాధర్, ఏఎస్ఐ గంగాప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల పట్ల నేటి యువత దూరంగా ఉండాలని ఎస్సై సందీప్ అన్నారు. గురువారం మండలంలోని మాక్లూర్ తండా ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పందీప్, ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: డ్రగ్స్, గంజాయి, వైట్నర్‌లాంటి మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానకరమని విద్యార్థులు వీటికి దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ వేణు మాధవ్ తెలిపారు. పట్టణ కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వేణుమాదవ్ మత్తు పదార్థాలు సేవించడం వల్ల శరీరంలోని మెదడు దెబ్బతిని అవయవాలు పనిచేకుండా పోయి పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుందని వీటికి దూరంగా ఉండాలని సూచించారు. అంతకుముందు ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో 5 కేరన్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, డాక్టర్ అజయ్‌పవర్, సీడీపీవో స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ డి. పెద్దన్న ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థులు డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మర్రిపల్లి భూపతి, రాజయ్య, దశరథ, అర్చన, అధ్యాపక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ , ఎంఈవో బట్టు రాజేశ్వర్‌లు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిస కావద్దని మాదక ద్రవ్యాలు ఆరోగ్యాన్ని పాడుచేయడమే కాకుండా మనిషిలోని సామార్థ్యాలను నశింపజేస్తాయివారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుండి బోధన్ బస్టాండ్ మీదుగా టీటీడీ కల్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బోధన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వద్దు, జీవితమే ముద్దు అని పేర్కొన్నారు. యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దని, జీవితాన్ని వెలుగు బాటలో నడిపించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో పద్మ, సీఐలు వెంకట నారాయణ, విజయ్ బాబు, ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు, విద్యావికాస్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, సంఘ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని పడిగెల్, వేల్పూర్, మోతె, అంక్సాపూర్ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, అక్రమ రవాణాలకు వ్యతిరేకంగా గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా గ్రామాల యువకులు టూకేరన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సంజీవ్ మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజన్న, వైద్య గణేష్, మల్లేశ్వరి, పీఆర్‌టీయు ప్రధాన కార్యదర్శి నర్సింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాక్లూర్: మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి హాని కల్పించే పదార్థాలని వీటి వాడకం ప్రమాదకరమని విద్యార్థులు వాటికి దూరంగా ఉం డాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ సోమిరెడ్డి అన్నారు. మండలంలోని విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై ఇంజనీరింగ్, ఫార్మసి, పాలిటెక్నిక్ విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి, సెక్రటరీ అమృతలత, ప్రిన్సిపాల్ గణేష్, సురేష్, ఎస్సై సిబ్బంది , అధ్యపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

మెండోర: మండలంలోని వెల్కటూర్ నడిమి తండాలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆర్మూర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, ఎన్సిల్లు, ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ప్రభాకర్, అంగన్‌వాడి టీచర్ సునీత, ఎక్సైజ్‌శాఖ అధికారులు, గ్రామ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మాదక ద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని సిరికొండ ఎస్సైరామ్ కోరారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన మరియు అక్రమ రవాణ వ్యతిరేక దినో త్సవం సందర్భంగా సిరికొండలో విద్యార్థులతో కలిసి పోలీసుసిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో హెచ్‌ఎం నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కారు బోల్తా : ఆరుగురికి స్వల్ప గాయాలు

రెంజల్,జూన్26(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాటాపూర్ గ్రామం వద్ద బుధవారం అర్ధరాత్రి సమయంలో కారుబోల్తా పడింది. నిజామాబాద్‌కు చెందిన కుటుంబ సభ్యులు సాటాపూర్‌లోని సౌమ్య గార్డెన్‌లో శుభకార్యానికి హాజరై తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్లే సమయంలో భారీ వర్షం కారణంగా వాహనం సాటాపూర్ చౌరస్తా వద్ద బోల్తా పడింది. డ్రైవర్‌తో పాటు ఐదుగురు ప్రయాణించడంతో వారికి స్వల్ప గాయాలైనట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. అర్ధరాత్రి సమయంలో అధిక వర్షం కురవడం వల్ల కారు అదుపు చేసే క్రమంలో బోల్తా పడినట్లు కుటుంబ సభ్యులు సర్వరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చెరువు నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలి

కోటగిరి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): చెరువు నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. పొతంగల్ మండల కేంద్రంలోని గ్రామ దేవతల ఆలయంలో గురువారం రైతులు చెరువు నీటి యాజమాన్యంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఖరీఫ్ పంట కొరకు నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. చెరువులు, కాలువల మరమ్మతు పనులను చేపట్టాలని పలువురు రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు పవన్, విఠల్, మాణిక్ అప్ప, శంకర్, దత్తు, మైముద్, రాజు, నాగేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

పెర్కిట్, జూన్26 (ఆంధ్రజ్యోతి): మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు బోధించే పద్ధతులపై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని నలంద పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు టీచింగ్ మెథడాలజీ, ఆక్టివిటిస్, ప్రాజెక్టువర్క్, స్పీకింగ్, రీడింగ్ అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. మాతృశ్రీ పబ్లిషర్స్ ఏఎం శంకర్, ట్రైనర్లు ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్ వారిని శాలువాతో సత్కరించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆర్మూర్ రూరల్, జూన్26 (ఆంధ్రజ్యోతి): వానకాలంలో సోకే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలూర్ మండల తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో గంగాధర్ అన్నారు. గురువారం ఆలూర్ మండల పరిషత్ కార్యాలయంలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటించి గ్రామంలోని అన్ని మంచినీటి ట్యాంక్‌లను శుభ్రం చేయాలన్నారు. తాగునీటి సరఫరాపై దృష్టి సారించి లీకేజీలు ఏర్పడితే తక్షణమే మరమ్మతులు చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంతోష్, పంచాయతీ కార్యదర్శి , అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షురాలిగా లక్ష్మీనర్సు

జక్రాన్‌పల్లి, జూన్26 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షురాలిగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామానికి చెందిన మాసం లక్ష్మీనర్సును నియమించారు. గురువారం ఆమెకు నియామక పత్రాన్ని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీదేవి అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా మహిపాల్ యాదవ్, జిల్లా కన్వీనర్‌గా బాపురావ్, గౌరవ అధ్యక్షుడిగా రాజన్న, ఉపాధ్యక్షునిగా జనార్ధన్, ఆర్మూర్ నియోజక వర్గ ఇన్‌చార్జిగా రాజమల్లు యాదవ్, సభ్యులుగా లక్ష్మీనర్సయ్య, మహిళ సభ్యురాలిగా మాజీ ఎంపీపీ మంజూల ప్రకాష్‌యాదవ్, లక్ష్మీ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులుగా గణేష్‌యాదవ్‌లను నియమించారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ఆర్మూర్ రూరల్, జూన్26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మునిపల్లిలో గల మహాత్మజ్యోతిబా పూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో మిగిలివున్న బీసీ, ఎస్సీ కోట సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పరుచూరి అనూష తెలిపారు. ఈ 29వ తేదీలోగా విద్యార్థినులు నేరుగా కళాశాలలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9948192406, 9666352860 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ముప్కాల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా బద్దం నర్సారెడ్డి

ముప్కాల్, జూన్26 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బద్దం నర్సారెడ్డిని నియమిస్తు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షునిగా నియమించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

వైద్య కళాశాలలో మానిటరింగ్ కమిటీ తనిఖీ



అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యులు

కామారెడ్డిటౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి వైద్యకళాశాలలో, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గురువారం మానిటరింగ్ కమిటీ బృందం తనిఖీ చేపట్టారు. ప్రస్తుతం ఉన్న కళాశాల సౌకర్యాలను పర్యవేక్షించి నిర్మాణంలో ఉన్న కళాశాల బిల్డింగ్, హాస్టల్స్ పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి లోటుపాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ సిబ్బంది తమకు జీతాలు రావడం లేదని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అధికారి రవీందర్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాద్, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, ఇన్‌చార్జ్ సూపరిటెండెంట్ వెంకట్, డీసీహెచ్‌ఎస్ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రైడేను డ్రైడేగా పాటించాలి

నవీపేట,జూన్26(ఆంధ్రజ్యోతి): వర్షాకాలానికి సంబంధించి సీజనల్ వ్యాధుల నివారణకు ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని నవీపేట ప్రభుత్వ ఆసుపత్రి సబ్‌యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు కోరారు. గురువారం మండల ఐకేపీ కార్యాలయంలో జరిగిన మండల మహిళా సమాఖ్య సమావేశంలో సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారైన నిల్వ ఉన్న నీటిని తొలగించి కొత్త నీటిని నింపుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపీఎం భూమేష్ గౌడ్, మండల మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

రైతు మహాసమ్మేళనం పోస్టర్ల ఆవిష్కరణ

నవీపేట,జూన్26(ఆంధ్రజ్యోతి): ఈ నెల 29న నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు సరిన్ కోరారు. గురువారం రైతు మహాసమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తారని, కార్యక్రమానికి పెద్దఎత్తున రైతులు, ప్రజలు, యువకులు, మహిళలు తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాజేందర్ గౌడ్, ఆనంద్, గణేష్, శ్రీకాంత్, రాజశేఖర్, రాము, సందీప్, గోపాల్ పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

భీమ్‌గల్ , జూన్26 (ఆంధ్రజ్యోతి): కార్మికశాఖ ద్వారా బీడీ కార్మికుల పిల్లలకు 2025-26 సంవత్సరానికి గాను ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీడీకార్మిక ఆసుపత్రి వైద్యుడు శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు ఆగస్టు 31 వరకు, ఇంటర్ నుంచి డిగ్రీ చదివే పిల్లలకు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు కార్మికశాఖ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం భీమ్‌గల్ అయ్యప్పనగర్ కాలనీలోని కార్మిక ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు.

నాగాపూర్‌లో గ్రామ దేవతలకు జలాభిషేకం

బాల్కొండ, జూన్26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగాపూర్ గ్రామంలో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభి షేకం చేశారు. గోదావరి నుంచి జలాలను తీసుకువచ్చి వలగొడుగుతో ఊరేగింపుగా వెళ్లి గ్రామంలోని అన్ని దేవతామూర్తులకు జలాభిషేకం చేసి వర్షాలు సమృద్ధిగా పంటలు భాగా పండాలని పూజలు చేశారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బస్సు, బైక్ ఢీకొని వ్యక్తి మృతి

ఆర్మూర్ టౌన్, జూన్26 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్ గ్రామంలో ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని కొటార్మూర్‌కు చెందిన మామిడి మహేష్ (38) అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. గురువారం మహేష్ తన ద్విచక్ర వాహనంపై భార్యను మహిళ ప్రాంగణం దగ్గర దించి ఇంటికి వెళ్తుండగా మర్గమధ్యలో కరీంనగర్ నుంచి ఆర్మూర్ వైపు వస్తున్న జగిత్యాల డిపో ఆర్టీసీ బస్సు మహేష్ ద్విచక్ర వాహనాన్ని వెనుకనుంచి ఢీ కొన్నదన్నారు. తలకు బలమైన గాయాలై చెవులు, ముక్కు నుంచి రక్తం కారి చనిపోయాడని, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

డీవీకేకు ఘన నివాళి

ఆర్మూర్ టౌన్, జూన్26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కుమార్ నారాయణ భవన్ వద్ద సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో డీవీకే మూడోవర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీవీకే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ దుర్గంపుడి వెంకట కృష్ణ (డీవీకే) పార్టీకి చేసిన సేవలతో ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నేతగా ప్రజాపంథ పోరాటాలకు పునాది వేసిన ఉద్యమ నిర్మాణకర్తను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమాల వైపు నడిచి కార్మిక సంఘం స్థాపించి అనేక నాయకులకు విప్లవం వైపు నడపాలని, బీడీ కార్మికుల అభ్యున్నతి కోసం జీవనభృతికోసం పోరాటం చేశాడని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి బి.దేవారాం, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ఎం.ముత్తెన్న, సబ్‌డి విజన్ కార్యదర్శి కిషన్, జక్కం శేఖర్, ఎం. నరేందర్, ఠాకుర్, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన డీసీసీబీ చైర్మన్

వేల్పూర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం లక్కోర గ్రామంలో బైరి అంజయ్య చిన్న కుమారుడు శ్రీకాంత్, వేల్పూర్‌లో విశ్వబ్రాహ్మణ ప్రభాకర్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి గురువారం మృతుల కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట సొసైటీ వైస్ చైర్మన్ శ్రీధర్, పన్నాల యశ్‌పాల్, సొసైటీ డైరెక్టర్ రాజరపు రాజన్న, పెద్ద హన్మాండ్లు గంగాధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు

వేల్పూర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం లక్కోర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం ఎంపీడీవో బాలకిషన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జీపీ కార్యదర్శి విజయ్‌కుమార్‌లు పరిశీలించారు. ఇళ్ల నిర్మాణంలో పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం ఉన్నందున ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు బేస్‌మిట్ లెవల్ పూర్తి చేసిన పనులకు లక్ష రూపాయలను లబ్ధిదారుని ఖాతాలో జమచేశామన్నారు. ప్రతీ సోమవారం పనులు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం ద్వారా రూపాయలను వారి ఖాతాలో జమచేశామన్నారు.

మగ్గిడిలో...

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మగ్గిడి, అమ్దాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం ఎంపీడీవో బ్రహ్మానందం పరిశీలించారు. మగ్గిడిలో 14 ఇళ్లు మంజూరు కాగా 6 ఇళ్లు పనులు ప్రారంభించారని, అమ్దాపూర్‌లో 23 మంజూరు కాగా 12 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శులు, గార్మ పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

దేగాంలో పరిశీలించిన బీజేపీ నాయకులు

ఆర్మూర్ రూరల్: ఆలూర్ మండలంలోని దేగాం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి యాదగిరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి చొరవతో 3500 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. వాటిలో ప్రతీ ఇంటికి కేంద్ర ప్రభుత్వం రూ. 3 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 2 లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బస సురేష్, ప్రణీత్‌గౌడ్, రమేష్, జంగం శివ, నరేష్, కేశవ్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

రామారెడ్డి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకాలు, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక క్యూలైన్ ద్వారా ఆలయ దర్శనాన్ని కల్పిస్తూ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.


పాతంగల్‌లో సిమెంట్ షాప్ సిమెంట్ స్టాక్


ఇంటి నిర్మాణానికి సిమెంట్ ఇటుకలు


: ఇంటి నిర్మాణానికి అవసరమైన కంకర

ఇంటి నిర్మాణం.. పెను భారం!

● నిర్మాణ సామగ్రి ధరలు పైపైకి ● ధరలు పెరగడంతో ఆందోళన చెందుతున్న గృహ నిర్మాణదారులు

కోటగిరి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నిర్మాణ రంగానికి ఎంతో అవసరం ఉన్న సిమెంట్, ఐరన్ ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ప్రతి యేటా ఐరన్, సిమెంట్ ధరలు పెరుగుతుండడంతో సామాన్యులకు ఇంటి నిర్మాణం పెను భారంగా మారుతోంది. దీంతో పాటు పోటాపోటీగా ఇసుక, కూలీలు, మేస్త్రీల ధరలు సైతం పెరుగుతుండడంతో ఇంటి నిర్మాణం పెను భారంగా మారుతుంది. కొందరు అప్పులు చేసి ఇళ్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మరి కొందరు ధరల పెరుగుదలతో మధ్యలోనే ఇంటి నిర్మాణాలు నిలిపివేస్తున్నారు. పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల కలగా మిగిలిపోయే పరిస్థితి నెలకొంటుంది.

● ఐరన్, సిమెంట్ ధరలు పైపైకి..

ఇళ్లు నిర్మించాలంటే సిమెంట్, ఐరన్ తప్పనిసరి. సిమెంట్, ఐరన్ ధరలు ప్రస్తుతం మార్కెట్లో ఆకాశన్నంటుతున్నాయి. గత యేడాది అక్టోబర్ నెలలో సిమెంటు బస్తా 250రూపాయల నుండి 300రూపాయలకు పెరిగింది. ప్రస్తుతం సిమెంట్ ధర 330నుండి 360వరకు ఉంది. ఏకంగా ఏడాది కాలంలోనే సిమెంట్ ధర సుమారుగా వంద రూపాయల వరకు పెరిగింది. అలాగే సిమెంట్ టీపీసీ, ఓపీసీ గ్రేడ్ ఆధారంగా ధరలు పలుకుతున్నాయి. టీపీసీ కంటే ఓపీసీ సిమెంట్ బస్తాకు ఆయా కంపెనీల నుండి 40నుండి 50రూపాయల వరకు ధర ఎక్కువగా ఉంటుంది. అలాగే సిమెంట్‌తో పాటు ఐరన్ ధరలు సైతం ఆకాశన్నంటుతున్నాయి. గత యేడాది ఐరన్ ధర టన్నుకు ఆయా కంపెనీలను బట్టి 51వేల రూపాయల నుండి 53వేల రూపాయల వరకు ఉండగా ప్రస్తుతం టన్నుకు 60వేల నుండి 62వేల రూపాయల వరకు పలుకుతుంది. ఒకేసారి టన్ను ధర 8వేల రూపాయల నుండి 9వేల రూపాయలకు పెరగడంతో నిర్మాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి నిర్మాణరంగంలో ఎక్కువగా సిమెంట్, ఐరన్‌ను ముడి సరుకుగా ఉపయోగిస్తారు.


ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్

● పెరిగిన ఇసుక, ఇతర సామగ్రి ధరలు

ఇంటి నిర్మాణ రంగంలో సిమెంట్, ఐరన్‌తో పాటు ఇసుక సైతం ఎంతో అవసరం. గత యేడాది ట్రాక్టర్ ఇసుక 2వేల లోపు ఉండగా ప్రస్తుతం దూర భారాన్ని బట్టి 2500 నుండి 3500రూపాయల ధర పలుకుతుంది. ఏకంగా ట్రాక్టర్ లోడ్‌కు వెయ్యి రూపాయల నుండి రెండు వేల రూపాయల వరకు ధర పెరిగింది. అలాగే ఇంటి నిర్మాణానికి ఉపయోగించే ఇటుకలు, టైల్స్, మార్బుల్స్, కలర్స్, పీవీసీ పైపులకు సైతం ధరలు పెరిగాయి. అలాగే టేకు దార్వాజాలు, తలుపులు, కిటికిల ధరలు సైతం పెరగడంతో సామాన్యులు ఇల్లు కట్టాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి నిర్మాణం చేపట్టే క్రమంలో సుమారు 20లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందని పనులు చేపడుతుండగా మరో 10లక్షల వరకు అదనంగా ఖర్చు అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తోడు ఇంటి నిర్మాణం చేపట్టే మేస్త్రీలు, కూలీల ధరలు సైతం పెరిగాయి. దీంతో ఇంటి నిర్మాణదారులు ఇబ్బందులు పడుతున్నారు.


పిల్లర్ల స్థాయిలో ఉన్న ఇంటి నిర్మాణం

● ఉమ్మడి మండలంలో 700 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

కోటగిరి మండలంలో 320 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 150 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైంది. వీటిలో 14ఇళ్లు బేస్‌మెంట్ లెవెల్, నాలుగు ఇళ్లు రూఫ్ లెవెల్ పూర్తయ్యాయి. పొతంగల్ మండలంలో 377ఇళ్లు మంజూరు కాగా బేస్‌మెంట్ లెవెల్‌లో 176ఇళ్లు ఉన్నాయి. 22ఇళ్లకు బిల్లులు చెల్లించారు. ఇంటి నిర్మాణం భారంగా మారుతుందని పలువురు లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు. పెరిగిన ధరలు, కూలీల కొరత, మేస్త్రీల కొరతతో ఇంటి నిర్మాణంపై అదనపు భారం పడుతుందని వాపోతున్నారు. దీంతో ఇంటి నిర్మాణం పెను భారంగా మారుతుందని లబ్దిదారులు వాపోతున్నారు.

● ధర పెరగడంతో వ్యాపారం తగ్గింది
భీంరావు, సిమెంట్ వ్యాపారి, పొతంగల్



ప్రస్తుతం సిమెంట్ ధరలు బ్రాండ్‌ను బట్టి బస్తాకు 80రూపాయల వరకు పెరిగింది. ధరలు పెరగడంతో కొనుగోళ్లు పడిపోయాయి. సిమెంట్ క ంపెనీలు లోడ్ బుకింగ్ చేసుకున్న వెంటనే డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నాయి. దీనికి తోడు స్టీల్ ధరలు కూడా పెరగడంతో వ్యాపారం తగ్గింది.

● ఇంటి నిర్మాణం భారంగా పెరిగింది
నీరడి శంకర్, గృహ నిర్మాణదారుడు



సొంతింటి కల నెరవేర్చుకోవడం భారంగా మారింది. సిమెంట్ ధరలు, స్టీల్ ధరలు, మేస్త్రీ, కూలీల ధరలు పెరగడంతో ఆర్థికంగా భారం పడుతుంది. ప్రభుత్వం ధరలు నిర్ణయిస్తే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది.

ఏపీ సీఎంను కలిసిన టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ యాదాగౌడ్


చంద్రబాబును కలిసిన దేగాం యాదాగౌడ్

సుభాష్‌నగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ దేగాం యాదాగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అమరావతిలోని సెక్రెటరియేట్‌లో గురువారం చంద్రబాబును కలిసి తెలంగాణలో తెలుగుదేశం పార్టీపై చర్చించారు. ఈ సందర్భంగా దేగాం యాదాగౌడ్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నామని, కార్యకర్తల భవిష్యత్తుపై ఆలోచించాలని కోరారు. జిల్లాలో గ్రామ, మండల కమిటీలు వేశారా అని చంద్రబాబు ఆరా తీయగా అన్ని కమిటీలు ఇప్పటికే వేశామని తెలిపారు. తెలంగాణ ప్రజలు టీడీపీ పార్టీని ఖచ్చితంగా ఆదరిస్తారని తెలిపారు. చంద్రబాబు సాను కూలంగా స్పందించారని త్వరలో తెలంగాణ ముఖ్యనేతలతో సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చిద్దామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బీర్కూర్‌లో వారాహి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


బీర్కూర్‌లో వారాహి అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

బీర్కూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని జోడు లింగేశ్వర ఆలయ సన్నిధిలో గురువారం వారాహి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. జూన్ 26 నుండి జూలై 4 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని పంతులు తెలిపారు. మొదటి రోజున అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పూజ, హోమాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ తొమ్మిది రోజులు భక్తులు వారాహి దేవిని విశేషంగా పూజించి, ఆశీస్సులు పొందుతారు. వారాహి నవరాత్రి విశేషాల గురించి అర్చకుడు భక్తులకు వివరించారు. ఈ తొమ్మిది రోజులు వారాహి దేవికి అంకితం చేయాలన్నారు. భక్తులు అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి, తమ కష్టాలను తొలగించాలని కోరుకోవాలన్నారు. అమ్మవారు భక్తుల కష్టాలను తొలగించడంతో పాటు సకల శుభాలు, ఐశ్వర్యాలు కలిగిస్తుందన్నారు.

పెరుగుతున్న నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి మట్టం

● ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతుండడంతో చిగురిస్తున్న రైతుల ఆశలు
● ప్రస్తుతం నిజాంసాగర్‌లో 5.203 టీఎంసీల నీటి నిల్వలు
● మంజీరాకు వెంటనే 1025 క్యూసెక్కుల నీరు రాక


నిజాంసాగర్‌లోకి కొత్త నీరు వచ్చి చేరుతున్న దృశ్యం

నిజాంసాగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఉభయ జిల్లాల వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి బుధవారం ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు మంజీరా నది వెంట వరద నీరు వచ్చి చేరుతూనే ఉంది. దీంతో ప్రాజెక్టు నీటి నిల్వలు క్రమేపాన పెరుగుతున్నాయి. నిజాంసాగర్ స్థాయికి లోనికి ఎగువ నుంచి 1025 క్యూసెక్కుల వరద నీరు వస్తూనే ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 1405 అడుగులు కాగా ప్రస్తుతం 1392.408 అడుగుల నీటి సామర్థ్యానికి చేరుకుంది. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా ప్రాజెక్టులో ప్రస్తుతం 5.203 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నా యి. ఈ నెల 18వ తేది నుంచి బోధన్, నిజామాబాద్ పట్టణాలకు తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేస్తున్న విషయం తెలిసింది. ఏడాది వర్షాకాలం ప్రాజెక్టు నీటి విడుదల ఇరిగేషన్ అధికార యంత్రాంగం ఇప్పటికీ ఖరారు చేయలేక పోయింది. ఈ ఏడాది ఇప్పటికే రైతులు 1,35,000 ఎకరాల్లో వరి నాట్లు వేసుకునేందుకు సమా యాత్తమయ్యారు. ప్రాజెక్టు నుంచి బోధన్, నిజామాబాద్ పట్టణాలకు తాగునీటి కోసం 0.35 టీఎంసీల నీటిని విడుదల చేస్తామన్న అధికారులు ఇప్పటి వరకు ప్రాజెక్టు ద్వారా ఒక టీఎంసీ నీటిని విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి వరద నీటిని నేరుగా సాగు గేట్ల ద్వారా ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఈ విడుదలయ్యే నీరు తాగునీటి అవసరాలకు, ఆయకట్టు కింద వరి నాట్లు వేసుకునేందుకు నీటిని విడుదల చేస్తున్నారా ప్రశ్నార్థకంగా మారింది. బుధ, గురువారాల్లో కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్ క్యాచ్ మెంట్ ఏరియాల నుంచి వరద నీరు వస్తూ ఉండడంతో ప్రాజెక్టులో నీటి నిల్వలు పెరుగుతూ ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభమై 20 రోజులు గడిచిన వర్షాలు కురియకపోవడంతో రైతులు ఆందోళన చెందారు వరుణుడు కరుణించడంతో వర్షాలు కురియడంతో నిజాంసాగర్ ఆయకట్టు రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. ఏడాది నిజాం సాగర్ ప్రాజెక్టు నిండి ఆయకట్టు కింద సిరులు పండుతాయని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రెవెన్యూ సదస్సుకు కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు

● సిర్పూర్ గుట్ట 830 సర్వేలో భూమి ఉందని అనేక మంది దరఖాస్తు


సిర్పూర్ గుట్ట

మోపాల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగరానికి కూత దూరంలో ఉన్న సిర్పూర్ గుట్టపై అందరి చూపు పడింది. ఇటీవల ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే. గతంలో స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో అనేక మందికి భూపంపిణీ చేసిన విషయం తెలిసిందే. అనేక మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ భూమి చూపలేకపోయారు. పట్టాలను అడ్డం పెట్టుకొని కొంత మంది బ్యాంకుల్లో రుణాలు కూడా తీసుకున్నారని చర్చనీయాంశమైంది. భూమి తప్ప పట్టాలు ఎక్కువ కావడంతో ఇప్పుడున్న అధికారులు తర్జన బర్జన పడుతున్నారు. 830 సర్వే నెంబర్‌లో తమకు భూమి ఉందంటూ తమకు భూమి ఉందని చెప్పుకుంటున్నారు తప్ప భూమి ఎక్కడుందో తెలియక రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. భూమి లేనిది పట్టాలు ఎలా వచ్చాయని రెవెన్యూ అధికారులే ఆశ్చర్యపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో పట్టాలున్న వారు భూమి తమకు లేదని ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు అనేక మంది దరఖాస్తులు చేసుకోవడంపై మండలంలో చర్చనీయాంశమైంది. మండలంలోని సిర్పూర్, ముదక్‌పల్లి, కాల్పోల్, బైరాపూర్, ఎల్లమ్మకుంట, తదితర ప్రాంతాల నుంచి అనేకమంది దరఖాస్తులను చేసుకున్నారు. ఈ విషయమై తహశీల్దార్ రామేశ్వర్‌ను అడుగగా దరఖాస్తులు చేసుకున్నంత మాత్రన సరిపోదని అన్ని విచారించిన తర్వాతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడం అందరి హక్కు అని పేర్కొన్నారు.

మెడికల్ కళాశాలలో లీకేజీల పర్వం

● వర్షం పడితే లీకేజీలు

నిజామాబాద్ అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల సమస్యలతో సతమతమవుతుంది. జిల్లాలో 2013-14 విద్యాసంవత్సరంలో జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ప్రారంభించారు. జిల్లా కేంద్ర ఆసుపత్రికి నూతన భవనాన్ని నిర్మించగా పాత ఆసుపత్రి భవనాన్ని మెడికల్ కళాశాలకు కేటాయించారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసి 2002లో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. ప్రస్తుతం ఆ భవనంలో మెడికల్ కళాశాల కొనసాగుతుండగా నిర్మించి 23 ఏళ్లు అయిన ఆ భవనంలో ఇప్పుడే లీకేజీలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్‌నాయక్ గురువారం జిల్లా కేంద్ర ఆసుపత్రితో పాటు మెడికల్ కళాశాలను తనిఖీ చేసి అ క్కడి వసతులను మెరుగుపరిచేందుకు వివరాలు తెలుసుకున్నా రు. ఆయన పర్యటించిన సందర్భంగా వర్షపునీరు మెడికల్ కళాశాల లో లీకేజీ అవుతున్న దృశ్యాలు కనిపించాయి. వర్షపు నీరు ఫ్లోర్ మీద పడకుండా సిబ్బంది బకెట్లను అడ్డుపెట్టడం కళాశాలలో చాలా చోట్ల కనిపించింది. పురాతన భవనం కావడంతో భవనంలో వసతులు అంతంత మాత్రం గానే ఉన్నాయి. సీలింగ్ కూడా చాలా చోట్ల ఊడిపోయింది. గోడలు సైతం తేమ వచ్చి పెచ్చులూడడం పలుచోట్ల కనిపించింది. 23 ఏళ్ల పురాతన భవనంలో కొనసాగుతున్న మెడికల్ కళాశాలను ఇప్పటికైనా అధికారులు మెరుగైన వసతులు కల్పించాలని వైద్య విద్యార్థులు కోరుతున్నారు.


మెడికల్ కళాశాలలో లీకేజీలకు బకెట్లను పెట్టిన సిబ్బంది

ఫొటోన్యూస్



మెడికల్ కళాశాల


ఊడిపోయిన సీలింగ్





వర్షం కురవాలని కప్పతల్లి ఆట


రామారెడ్డి మండల కేంద్రంలో వర్షం పడాలని కప్పతల్లి ఆటలాడుతున్న మహిళలు

రామారెడ్డి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా గ్రామాల్లో వర్షాలు కరువయ్యాయి. దీంతో వర్షం పడాలని కోరుతూ గ్రామాల్లో, తండాల్లో కప్పతల్లి ఆటలు ఆడుతూ మహిళలు పాటలు పాడుతున్నారు. గ్రామాల్లో వీధుల గుండా ఇంటింటికీ తిరుగుతూ వర్షాలు పడాలని కోరుతూ పాటలు పాడుతూ ప్రజలను కనువిందు చేస్తున్నారు. ఇంటింటికి తిరు గడంతో వర్షాల మీద పాటలు వింటూ కప్పతల్లిపై నీళ్లు పోస్తూ దేవుళ్లకు మొక్కులు మొక్కుతున్నారు. రామారెడ్డి మండల కేంద్రంతో పాటు రెడ్డిపేట్, అన్నారం, పోసానిపేట్, కన్నాపూర్, గొల్లపల్లి, గిద్ద, మద్దికుంట, ఇసన్నపల్లి, సింగిరాయిపల్లి తదితర గ్రామాల్లో, తండాల్లో గురువారం వివిధ రకాల పాటలు పాడుతూ నృత్యం చేశారు. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ప్రసిద్ధిగాంచిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయం, శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, మద్దికుంట గ్రామ శివారు అడవి ప్రాంతంలో ఉన్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, పోసానిపేట్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరాలయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కప్పతల్లి ఆటలు, పాటలు పాడుతున్న మహిళలకు డబ్బులు, బియ్యాన్ని దానం చేశారు. వర్షాలు సకాలంలో పడితే పంటలు బాగా పండుతాయని గ్రామాల్లో, తండా ల్లో గ్రామాల దేవుళ్లకు, దేవతలకు ప్రత్యేక పూజ లు, వంటలు చేస్తూ వన భోజనాలు చేసుకుంటు న్నారు. వర్షాకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని ప్రజలు దేవుళ్లకు కోరుతున్నారు..

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి,జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ల మేరకు అన్ని పథకాలు నేరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మరో పదేళ్ల పాటు సీఎం గా కొనసాగుతున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 100శాతం గెలువబోతున్నారని జోస్యం చేప్పారు. మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి సహకార సంఘం ద్వార దూస్‌గాం, నడిమి తాండ, నక్కల గుట్ట తాండ, లలో నూతనంగా నిర్మించిన సహకార గోదాముల ను ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి ప్రారంభించారు.పంచాయతీ భవనం రూ.20లక్షలతో శంఖుస్థాపన, రూ.60లక్షలతో ఆర్‌అండ్ బీవంతెన నిర్మాణం పనులకు ఎమ్మెల్యేశంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రూ.8లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని బీజేపీ నాయ కుల మాటాలు, నమ్మవద్దన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. మహిళ సాధికారత కోసం ఒక్కో మహిళకు రూ.10లక్షల వడ్డీలేని రుణాలను ఇవ్వడం జరిగిం దన్నారు. ఇంది రమ్మ ఇళ్లనిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీ గెలుచు కుం టుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విండో ఛైర్మన్ రాంచందర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతపూర్ గంగా ధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు పొలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కంచెట్టి గంగాధర్, సాయిరెడ్డి, శాంసన్, వాసుబాబు, ధర్మగౌడ్, శ్రీనివాస్ గౌడ్, దుర్గేశ్, పాల్గొన్నారు.

● బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

మండలంలోని మిట్టపల్లిలో దశగౌడ్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరామర్శించి రోధిస్తున్న కుటుంబాన్ని ఓదార్చారు. అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని అన్నారు.

మోర్తాడ్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్



మోర్తాడ్ కార్డన్ సెర్చ్‌లో యువకులతో మాట్లాడుతున్న ఆర్మూర్ ఏసీపీ

మోర్తాడ్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):మోర్తాడ్ పరిధిలోని గోవింద్‌రెడ్డి కాలనీలో గురువారం రాత్రి ఆర్మూర్ డివిజన్ స్థాయి పోలీసు అధికారులు కాడన్ సెర్చ్ నిర్వహించారు. భారీ ఎత్తున పోలీసు అధికారులు కాలనీని చుట్టు ఎక్కల దిగ్భంధం చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ వాహనాలను తనిఖీ చేస్తూ ఇంటిలో ఉన్న కార్లు, బైకులు, ఇతర వాహనాలను ఒకచోట చేర్చారు. ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి యువకులతో మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని గ్రామంలో అన్ని వర్గాల వారు కలిసి మెలసి ఉండాలని అన్నారు. భారతదేశంలో ఎన్నో భాషలు, మతాలు ఉన్నప్పటికీ సామరస్యంగా ఉంటున్నారని అదే విధంగా యువకులు కూడా అందరితో కలిసిమెలసి ఉండి తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. మత ఘర్షణలకు వెళ్లవద్దని ఎలాంటి సమస్యలున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆర్మూర్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి వివరించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని సైబర్ నేరాలకు పాల్పడవద్దని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిశితా డిగ్రీ కళాశాల ఫలితాలు విడుదల



ఫలితాలను విడుదల చేస్తున్న టీయూ పరీక్షల నియంత్రణ అధికారి సంపత్‌కుమార్

నిజామాబాద్ అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):నగరంలోని నిశితా డిగ్రీ కళాశాల అటానమస్ ఫలితాలను గురువారం తెలంగాణ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కె.సంపత్‌కుమార్ విడుదల చేశారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం 2వ, 4వ, 6వ సెమిస్టర్ రెగ్యూలర్ ఫలితాలతో పాటు 1, 3, 5వ సెమిస్టర్ల బ్యాక్ లాగ్ ఫలితాలను విడుదల చేశారు. మొదటి అటానమాస్ బ్యాచ్ ఫలితాలను విడుదల చేయడం జరిగిందని కళాశాల చైర్మన్ నిఖిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్యాట్రన్ వినయ్, కోఆర్డినేటర్ రాజు, డైరెక్టర్ ఓఎం షేక్, ప్రిన్సిపల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బనకచర్లపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్

నిజామాబాద్ కల్చరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): బనకచర్ల ప్రాజెక్టు పై అఖిల పక్షాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వెంకట్ డిమాండ్ చేశారు. సీపీఎం కార్యాలయంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై రాష్ట్రంలో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో దాని ప్రభావం ఉంటుందన్నారు. అఖిల పక్షం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ బంధును అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. పెన్షన్‌ను 2వేల నుంచి 4వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. మహిళలకు నెలకు 2,500లు జీవ నభృతి అందిస్తామని చెప్పి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రమేష్‌బాబు, కార్యదర్శి వర్గసభ్యులు వెంకట్‌రాములుతో పాటు పలువురు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి నాలుగు రోజుల జైలు

ధర్పల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి 4 రోజుల జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు వెలువరించింది. ఈ నెల 24న ధర్పల్లి గ్రామ శివారులోగల ఎల్లమ్మ ఆలయం వద్ద ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో డ్రంకన్‌డ్రైవ్ నిర్వహిస్తుండగా రొడ్డబాబు అనే వ్యక్తి మద్యం సేవించి వాహనాన్ని నడిపాడు. ఇతన్ని విచారించగా మోతాదుకు మించి 408 ఎంజీ మద్యం సేవించినట్లు తేలింది. రొడ్డబాబును గురువారం న్యాయస్థానం ముందు హాజరుపర్చగా అతనికి 4 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువడించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు ఖచ్చితంగా పాటించాలని ఎస్సై రామకృష్ణ సూచించారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దు

● జిల్లా న్యాయాధికారి భరతలక్ష్మి

మోపాల్,జూన్ 26 (ఆంధ్రజ్యోతి):రోజురోజుకి విచ్చలవిడిగా మత్తు పదార్థాలు రవాణా అవుతున్నాయని విద్యార్థులు మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయాధికారి భరతలక్ష్మి అన్నారు. బోర్గాం(పి) ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం డ్రగ్స్ వాడవద్దని అవగాహన కల్పించారు. డ్రగ్స్ నివారణ విషయంపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో బోర్గాం(పి) పాఠశాల నుంచి సుమీష గెలుపొందింది. ఈమెకు జిల్లా న్యాయాధికారి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వివిధ పోటీలో పాల్గొని బహుమతి పొందడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్య సాధనగా కృషి చేయాలని డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిస కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. .

మోపాల్:మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, మత్తు పదార్థాల రవాణాను నివారించాలని మోపాల్ ఎస్సై యాదగిరి గౌడ్ అన్నారు. గురువారం మోపాల్ మండల కేంద్రంలో మత్తు పదార్థాల నివారణకై పోలీసుల ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులు, యువకుల చే ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై నాగభూషణం, పోలీసులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ధర్పల్లి:మాదక ద్రవ్యాలపై ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం మండల కేంద్రంలోగల మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామంలో విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఎస్సై మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలను వినియోగిస్తే కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఇంటర్నేషనల్ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం డిచ్‌పల్లి సీఐ వినోద్, ఎస్సై షరీఫ్ , ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా న్యాయాధికారి

ఈ కార్యక్రమంలో సీఐ,హెచ్ఎం సీతయ్య, ఎల్ఎస్ఎం హెచ్ఎం , వీడీసీ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజామాబాద్ లీగల్:అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్విని యోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాకోర్టు ప్రాంగణంలో ర్యాలీని పచ్చజెండా చూపి ప్రారంభించారు నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయాధికారి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్ పర్సన్ జీవీఎన్ భరతలక్ష్మీ మాట్లాడుతూ.. డ్రగ్స్ అలవాటు మానవ జీవితాలను తారుమారు చేస్తాయని అని తెలిపారు. చట్టాల పరమార్థం ప్రజలకు చేరవేయడానికి ఎనలేని కృషిని న్యాయసేవా సంస్థ చేస్తున్నదని తెలిపారు.జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయాధికారి ఉదయ్ భాస్కర్‌రావు మాట్లాడుతూ.. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ ఉద్దేశం ప్రజలను చైతన్య వంతులను చేయడమేనని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిళ్ల సాయరెడ్డి, మాట్లాడుతూ.. తెలంగాణా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారాలని దానికి యువత చేయూతనివ్వాలని అన్నారు కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయాధికారులు, ఆశాలత, జూనియర్ సివిల్ న్యాయాధికారి కుష్బూఉపాధ్యాయ్, గోపికృష్ణ, వడ్డి హరికుమార్, శ్రీనివాస్ రావు, నిజామాబాద్ బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు మామిళ్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్,న్యాయసిబ్బంది, కక్షిదారులు, పారాలీగల్ వాలం టీర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రారంభమైన బోనాల ఉత్సవాలు

నిజామాబాద్ కల్చరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):ఆశాడమాసం పురస్కరించుకొని గ్రామ దేవతలకు అందించే బోనాల ఉత్సవాలు గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఆలయాల్లో గ్రామ దేవతలకు బోనాల ఉత్స వాల ప్రారంభ సూచికగా ఘటాలను వేద మంత్రాలతో ప్రతిష్టించారు. భక్తు లు గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకుంటూ బోనాలను సమర్పించుకున్నారు. నెలరోజుల పాటు జరిగే బోనాల జాతరకు పెద్ద సంఖ్యలో ఆలయాలకు బోనాలను పట్టుకొని భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉండటంతో ఆయా ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

● నేడు పూరిజగన్నాథుని రథోత్సవం

ఆధ్యాత్మిక శోభలు సంతరించుకునే పూరి జగన్నాథ రథయాత్ర శుక్రవారం జరగనుంది. ప్రపంచంలోనే పేరుగాంచిన పూరిజ గన్నాథుని రథయాత్ర భక్తులకు భక్తిపారవశన్ని అందిస్తుంది. ఆషా ఢ మాస విధియతితినాడు రథో త్సవాన్ని నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుంది. రథయాత్రలో శ్రీకృష్ణు డు, బలరాముడు, సుభద్ర విగ్రహాలతో రథయాత్రను నిర్వహిస్తారు. జిల్లా కేంద్రంలో పూరి జగన్నాథ రథయాత్రను లక్ష్మీనారాయణ స్వామి, ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. నగర పూరవీధులగుండా సాగే రథోత్స వానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలి

సుభాష్‌నగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):విద్యుత్ వినియోగదారులురైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, విని యో గదారులు సొంతంగా విద్యుత్‌కు సంబంధించిన పనులు ఎట్టి పరి స్థితుల్లోనూ చేయకూడదని తెలిపారు. కంటికి కనిపించని విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. తెగిపడిన వేలాడుతున్న వదులుగా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదని ప్రమాదకరంగా ఉన్నటువంటి తీగలను గమనించి సంబంధిత విద్యుత్ సిబ్బందికి లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 1912 ద్వారా తెలపాలన్నారు.పశువుల యజమానులు మేతకు తీసు కెళ్లినప్పుడు ట్రాన్స్‌ఫా ర్మర్లు, స్థంబాల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్త పడాలన్నారు. ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ చేయాలని, సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడటం వల్ల షాక్ గురైచనిపోతున్నారని అన్నారు. ఎవరైనా పొరపాటున కరెంట్ షాక్‌కు సంభవిస్తే దగ్గర లోని వ్యక్తులు షాక్ గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమా దం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదన్నారు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి కర్రలాంటి వస్తువులను వాడటం చేయా లన్నారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ అవసరాల నిమిత్తం కరెంటు మోటార్లు, సర్వీస్ వైర్లు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని ఏమరపాటుతో తాకరాదన్నారు.విద్యుత్‌ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతా యని అన్నారు. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టాటర్లు, జీఐ పైపులు, ఫుట్‌వాల్‌ను తాకడం అత్యంత ప్రమాకరమని అన్నారు. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చని తెలిపారు. రైతులు, విని యోగదా రులు స్వయంగా చిన్న పెద్ద కరెంటు పనులు చేసుకొని నిండు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. అర్హతకల ఎలక్ట్రీషియన్ లతో పనులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సిబ్బంది చేయవల్సిన పనులు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అధికారికంగా ఫ్యూజులు మార్చడం, రిపేర్ చేయడం, ఏబీ స్విచ్‌లు ఆపరేట్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదం అన్నారు. గ్రా మీణ విని యోగదారులు తమ పరిధిలోని క్షేత్రస్థాయి విద్యుత్ సిబ్బంది, లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్, సీనియర్ లైన్‌ఇన్స్‌పెక్టర్, సబ్ ఇంజ నీర్, సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి వారి సేవలను పొందాలని కోరారు.

క్రీడా పాఠశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి 4వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులను పొడగించినట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ముత్తెన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 వరకు దరఖాస్తులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. 28న ఉదయం 9గంటలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు నాగారంలోని రాజారాం స్టేడియంలో హాజరుకావాలని తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు ఒరిజినల్, 4వ తరగతి బోనాఫైడ్, జనన ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, కులంసర్టిఫికెట్, 5 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో హాజరుకావాలన్నారు.

మత్స్యకార సహకార ఎన్నికలపై అవగాహన

నిజామాబాద్ అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా మత్స్యకార సహకార సంఘాల ఎన్నికలు, తెలంగాణ సహకార సంఘాల చట్టం, విజయగాదల ప్రదర్శన అంశాలపై గురువారం నిజామాబాద్ ఎన్‌జీవోస్ కమ్యూనిటీ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి లయాక్ మోయినొద్దీన్, ఎం. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఇద్దరు ఎస్సైలకు సీపీ అభినందన

నిజామాబాద్ అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):జిల్లాలో ఏఎస్సైలుగా పని చేస్తూ ఎస్సైలుగా పదోన్నతి పొందిన ఇద్దరిని సీపీ సాయిచైతన్య అభి నందించారు. ఏఎస్సైగా రుద్రూర్‌లో పనిచేస్తున్న ఎస్.రాజు, సీసీఎస్‌లో ఏఎస్సైగా పని చేస్తున్న భీమ్ రావులు ఎస్సైలుగా పదోన్నతి పొందడంతో వారిని సీపీ అభినందించారు. దీర్ఘకాలి కంగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారికి పదోన్నతి ద్వారా మరింత మెరుగ్గా పనిచేసే అవకాశం వస్తుందని ఆయన తెలిపారు.

మంత్రిని కలిసిన మాజీ ఎంపీపీ

ఇందల్వాయి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడిగోపి హైదరాబాద్‌లో గురువారం మర్యాధపూర్వకంగా కలిశారు. శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. నూతనంగా మంత్రి పదవి చేపట్టిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరటపల్లి గంగాధర్, అనిల్, దేవేశ్, రోహిత్‌గౌడ్, మద్ది గంగాధర్, ఫైనాన్స్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు మార్క్ అవుట్‌వేసిన నాయకులు

సిరికొండ జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సిరికొండ మండలం వర్ధ్యాన్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి ప్రీత్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మార్క్‌అవుట్ వేసి నిర్మాణాలను ప్రారంభించారు. తండాల ఇళ్లులేని గిరిజనులకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకంలో ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది.లబ్ధిదారులకు మంజూరుపత్రాలను అందజేసిమార్క్‌అవుట్ వేశారు.ఇళ్ల నిర్మాణాలను వేగంగా పనులు చేసుకుంటే ప్రభుత్వం దశల వారిగా బిల్లులు మంజూరు చేస్తుందని పార్టీ నాయకులు గ్రామంలో ఎనిమిది మందికి ఇంది రమ్మ ఇళ్లు మంజూరయ్యాయిని కాంగ్రెస్ నాయకులు బానవత్ మోజీరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి ప్రీత్మ,లబ్ధిదారులు,నాయకులు పాల్గొన్నారు.

80 వసంతాల టీఎన్‌జీవోస్ సభకు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరుకావాలి

సుభాష్‌నగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):80 వసంతాల టీఎన్‌జీవోస్ సభకు జిల్లా నుంచి ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరుకావాలని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్య క్షుడు నాశెట్టి సుమన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరిగిన కార్య వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఎన్‌జీవోస్ సంస్థ ఏర్పడి 20 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో లక్షలాది మంది ఉద్యోగులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలో తేదీని ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్గ సభ్యులు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి నేతికుంటశేఖర్, రాష్ట్రఉపాధ్యక్షుడు గైనిగంగారాం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

నిజామాబాద్‌కల్చరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించి తలపెట్టిన ఒక్కరోజు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు, భూమన్న, ప్రధాన కార్యదర్శి దాసు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులకు మరణశాసనం విధించారని అన్నారు.ఈకార్యక్రమంలో కమిటీఉపాధ్యక్షుడు సూర్యశివాజీ, నీలంసాయిబాబా, మల్లికార్జున్,సహాయకార్యదర్శులుశివకుమార్,గంగాధర్,బాలయ్య,భారతి పాల్గొన్నారు.

జిల్లాలో భారీ వర్షం

(ఐదో పేజీ తరువాయి)

సాగు చేస్తున్నారు. వర్షాలు ఇదే రీతిలో పడితే ఎక్కువ మొత్తంలో పంటలను సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీవర్షం పడటంతో ఎస్సారెస్పీలోకి స్వల్ప వరద మొ దలైంది. ప్రాజెక్టులోకి 2894 క్యూ సెక్కుల వరద వచ్చి చేరుతోం ది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులకు గాను 1064 అడుగుల నీళ్లు ఉన్నా యి. ప్రాజెక్టు పూర్తి కెపాసిటీ 80.5 టీఎంసీలకు గాను ప్రస్తుతం 14.772 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. నైరుతి రుతుపవనాల ప్రభావంతో వచ్చే నాలుగు రోజులు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు జిల్లాలో పడతాయని పొలాసకు చెందిన వ్యవసాయ పరిశోధన కేంద్రం వాతావరణ శాస్త్రవేత్త శ్రీలక్ష్మి తెలిపారు.

రైతు ఉద్యమాలకు కేంద్రంగా జిల్లా

(ఐదో పేజీ తరువాయి)

గురువారం పరిశీలించారు. కార్యాలయంలో పోలీసులు మంత్రికి పోలీసులు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కార్యాలయాన్ని పరిశీలించి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాని అన్నారు. అనంతరం నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించనున్న రైతు సమ్మేళన సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ ప్రాంగణంలో కలియతిరుగుతూ పలు సూచనలు చేశారు. సభ పరిశీలిస్తున్న సమయంలో కేంద్ర పెద్దలు సభ ఏర్పాట్లపై కిషన్ రెడ్డిని ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు. కేంద్రమంత్రి వెంట ఎంపీ ధర్మపురి అర్వింద్, జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, సీనియర్ నేతలు మోహన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, నాగోల్ల లక్ష్మీనారాయణ, స్రవంతిరెడ్డి, హేమలత, న్యాలం రాజు, పెద్దోల్ల గంగారెడ్డి, స్వామిదాసు, పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో జక్రాన్‌పల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీపీ అనంత్ రెడ్డి బీజేపీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంత్‌రెడ్డితో పాటు మరికొంతమంది కార్యకర్తలు చేరారు.

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెంచాలి

(ఐదో పేజీ తరువాయి)

వైద్య విద్యార్థులకు అనుగుణంగా ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాల్లో ఖాళీలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచిం చారు. వైద్య విద్యార్థులకు ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేస్తుంద న్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లకు యంత్రాంగం తరఫున సహకరిస్తామని ఆయన తెలిపారు. ఇందులో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్, డీఎంహెచ్‌వో రాజశ్రీతో పాటు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు



యువకుడిని అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

నిజామాబాద్‌అర్బన్,జూన్ 26 (ఆంధ్రజ్యోతి):గంజాయి అమ్ముతున్న యువకుడి టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌సాయిచైతన్య, ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జిఏసీపీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య మరియు ఎస్సై గోవింద్ మరియు సిబ్బంది నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ గ్రామ శివారులో గల కోల్డ్‌స్టోరేజ్ దగ్గర దారుకుమార్ అనేవ్యక్తి గంజాయి అమ్ముతుండగా అతనిని పట్టుకున్నారు. అతనిని తనిఖీ చేయగా అతని ప్యాంటు జేబులో ఐదు గంజాయి పాకెట్లు దొరకగా అతని నివసించే గడిలో తనిఖీ చేయగా ఒక బ్యాగులో 5.25 కేజీల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తదుపరి నిమిత్తం ఎండు గంజాయిని, నిందితున్ని మరియు ఒక సెల్‌ఫోన్‌ను నిజామాబాద్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు.

సౌండ్ పొల్యూషన్ బుల్లెట్ బండికి జరిమానా

నిజామాబాద్ అర్బన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌కు ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించినందుకు జరిమానా పడింది. ట్రాఫిక్ పోలీస్ బుల్లెట్ బండి శబ్ద కాలుష్యం చేయడంతో ఫైన్ కోసం చలాన్ విధించారు. సంబంధిత ఈ-చలాన్ ద్వారా రూ.1400 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : కన్నప్ప (11.20, 3.00, 6.40, 10.20)
స్క్రీన్-2 : కుబేరా (11.40, 3.20, 7.00, 10.40)
స్క్రీన్-3 : ఎఫ్-1 ది మూవీ (తెలుగు) (10.05, 1.20)
: మార్గన్ (4.35)
: ఎఫ్-1 ది మూవీ (ఇంగ్లీష్) (7.25, 10.40)
స్క్రీన్-4 : సితారే జమీన్ పర్ (హిందీ) (10.10, 4.30, 10.50)
: మా (హిందీ) (1.35, 7.55)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..
స్క్రీన్-1: కన్నప్ప (10.40, 3.40, 7.10, 10.35)
స్క్రీన్-2: కుబేరా (10.30, 1.55):
మార్గన్ (5.25, 10.50)
స్క్రీన్-3: కన్నప్ప (12.25)
: కుబేరా (3.50, 7.15, 10.40)

దేవి: కన్నప్ప (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్: కుబేరా (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ :మా (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: మార్గన్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్